రేషన్‌కార్డు లేనివారికి పథకాలు వర్తింపజేయాలి

ఝరాసంగం, జనవరి 6 : ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభల్లో రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న వారికి కొత్తరేషన్ కార్డులతో సహా అభయ హస్తం ఆరు గ్యారెంటీలను వర్తింపజేయాలని ఎల్గోయి సర్పంచ్ ఓంప్రకాశ్ పాటిల్ కోరారు. శనివారం ఝరాసంగం మండలపరిధిలోని ఎల్గోయి, పొట్టిపల్లి, బొరేగావ్, బొప్పన్‌పల్లి, ప్యారవరం గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాలను తహసీల్దార్ సంజీవరావు, ఎంపీడీవో కొర్లపాటి సుజాత ఆధ్వర్యంలో కొనసాగింది. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

ఝరాసంగం : ఎల్గోయిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు

ఘనంగా శ్రీరాముడి అక్షింతల శోభాయాత్ర

గుమ్మడిదల, జనవరి 6 : అయోధ్యలోని శ్రీరాముడి అక్షింతలు ఊరూరా శోభాయాత్రగా నిర్వహిస్తున్నారు. శనివారం మండలంలోని బొంతపల్లి, వీరభద్రనగర్ కాలనీ, వీరన్నగూడెం గ్రామాల్లో శ్రీరాముడి అక్షింతలను బ్యాండ్‌మేళాలతో జై శ్రీరామ నామస్మరణలతో కనులపండువగా శోభాయాత్ర నిర్వహించారు. ఇందులో ఎంపీపీ సద్ది ప్రవీణావిజయభాస్కర్‌రెడ్డి, గ్రామాల సర్పంచ్‌లు ఆలేటి నవీనాశ్రీనివాస్‌రెడ్డి, మమతావేణు, ఎంపీటీసీ నాగేందర్‌గౌడ్, అర్చకులు హరాచార్యులగిరీశ్, భక్తులు సంజీవరెడ్డి, వినోద్‌గౌడ్, ముద్దంగుల గోపాల్, మోహన్, గిరి పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతల ఊరేగింపు

కోహీర్, జనవరి 6 : మండలంలోని కవేలి గ్రామంలో శనివారం అయోధ్య రామయ్య అక్షింతలను ఊరేగించారు. అనంతరం అక్షింతలను గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్రగా ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు రాములు, అనిల్‌స్వామి, కిష్టయ్య, హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జోగిపేటలో రాములోరి అక్షింతలు పంపిణీ

అందోల్, జనవరి 6 : అయోధ్య రామజన్మభూమి తీర్థ క్షేత్రట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీరాముడి పూజిత అక్షింతలను శనివారం అందోల్-జోగిపేట మున్సిపాలిటీలో చైర్మన్ మల్లయ్య, పలువురు హిందూసంఘాల నాయకులు ప్రజలకు పంపిణీ చేశారు. అక్షింతలకు క్లాక్‌టవర్ మీదుగా పట్టణంలో శోభాయాత్ర నిర్వహించి ఇంటింటికీ తిరుగుతూ అందజేశారు.

శ్రీరాముడి అక్షింతల ఊరేగింపు

జిన్నారం, జనవరి 6 : జిన్నారంలో అయోధ్య రామాలయ అక్షింతలను హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శనివారం ఊరేగించారు. అక్షింతలను ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

ఇంటింటికీ రామయ్య అక్షింతలు పంపిణీ

బొల్లారం, జనవరి 6: అయోధ్య రామమందిరంలో శ్రీరామ విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా వచ్చిన పూజిత అక్షింతలను బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాత హనుమాన్ ఆలయంలో అక్షింతలతో ప్రదక్షణ నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఇంటింటికెళ్లి అక్షింతలతోపాటు విగ్రహ ప్రతిష్ఠాపన కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో హిందూ ధర్మ ప్రచార సమితి సభ్యులు రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోహీర్ : కవేలి గ్రామంలో అయోధ్య అక్షింతలను ఊరేగిస్తున్న భక్తులు

దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

జహీరాబాద్, జనవరి 6 : ప్రజాపాలనలో వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు ఏర్పాట్లు చేశామని జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్ సుభాశ్‌రావు తెలిపారు. శనివారం జహీరాబాద్ మండలంలోని రంజోల్ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు ఆన్‌లైన్ నమోదుపై అవగాహన కల్పించారు. డిసెంబర్ 28నుంచి జనవరి 6 వరకు జరిగిన ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు అవసరమైన కంప్యూటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఆభయహస్తం ఆరు గ్యారెంటీ దరఖాస్తులను అర్హులైన వారికి అందించేందుకు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కుమార్‌స్వామి, మున్సిపల్ డీఈఈ దీప్‌చంద్, విద్యార్థులు పాల్గొన్నారు.

జహీరాబాద్ మండలంలోని రంజోల్ పాలిటెక్నిక్ విద్యార్థులకు ఆన్‌లైన్ నమోదుపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ సుభాశ్‌రావు

వెండి కవచాలంకరణలో అమ్మవారు

గుమ్మడిదల, జనవరి 6: బొంతపల్లి భద్రకాళీసమేత వీరభద్రస్వామికి భక్తులు వెండికవచాలను, స్వర్ణకవచాలను అందజేసి మొక్కులు చెల్లించుకుంటున్నారు. శనివారం వీరన్నగూడెంలోని బొంతపల్లి భద్రకాళీసమేత వీరభద్రస్వామి ఆలయంలో భక్తులు అమ్మవారికి వెండికవచాన్ని కానుకగా అందజేశారు. ఈవో శశిధర్‌గుప్తా, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు రవీంద్రమూర్తి, సోమయ్య దాత ల సమక్షంలో అమ్మవారికి రజత కవచాన్ని అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఇక నుంచి ప్రతి పర్వదినాన అమ్మవారికి వెండికవచాన్ని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఈవో వెల్లడించారు. దాతలకు ఆలయ మర్యాదలతో సన్మానించి తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు, అర్చకులు పాల్గొన్నారు.

గుమ్మడిదల: వెండి కవచాలంకరణలో పూజలందుకున్న భద్రకాళీమాత

సాహిత్య పోటీల్లో రాణించిన 'తారా' విద్యార్థులు

సంగారెడ్డి కలెక్టరేట్, జనవరి 6: సత్యసాయి సేవాసమితి, కళాశాల లిటరసీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి సాహిత్య పోటీల్లో విద్యార్థులు బహుమతులు సాధించారని తారా ప్రభుత్వ డిగ్రీ, పీజీ అటానమస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్ తెలిపారు. శనివారం విజేతలను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో అవగాహన, వాచక నైపుణ్యాలను పెంపొందించేందుకు జిల్లాస్థాయి వక్తృత్వ పోటీలను నిర్వహించారని తెలిపారు. ఈ పోటీల్లో కళాశాలకు చెందిన పావనికి తెలుగు పోటీల్లో ప్రథమ బహుమతి, ఆంగ్లంలో శివచంద్ర భవానీకి తృతీయ బహుమతి లభించిందని వివరించారు. ఈనెల 7న బీహెచ్ఈఎల్‌లో జరిగే కార్యక్రమంలో బహుమతుల ప్రదానం ఉంటుందన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాళ్లు, ప్రవీణ, డాక్టర్ వెంకటేశం, లిటరసీ క్లబ్ కన్వీనర్ జలీల్, ఎన్ఎస్ఎస్ అధికారులు పాల్గొన్నారు.

వందశాతం డాటా ఎంట్రీ పూర్తిచేయాలి

టెలీ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, జనవరి 6: సంగారెడ్డి జిల్లాలో స్వీకరించిన ప్రజాపాలన దరఖాస్తుల డాటాఎంట్రీ 100శాతం కచ్చితంగా పూర్తిచేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. శనివారం నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులన్నింటినీ పూర్తి పారదర్శకతతో పకడ్బందీగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. వెబ్‌సైట్ లాగిన్స్ కేటాయించామని చెప్పారు. సంబంధిత ఎంపీడీవో, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాల్లో మాత్రమే డాటాఎంట్రీ చేయించాలని సూచించారు. విధిగా పర్యవేక్షణ ఉండాలన్నారు. డాటాఎంట్రీ పూర్తి కాగానే దరఖాస్తులను జాగ్రత్తగా భద్రపర్చాలని స్పష్టం చేశారు. ఇప్పటివరకు డాటాఎంట్రీ ప్రారంభించని వారు లాగిన్స్ క్రియేట్ చేయించి వెంటనే ఎంట్రీ పనులు ప్రారంభించాలన్నారు. నిర్ణీత గడువులోగా ఎంట్రీ పూర్తి కావాలన్నారు. అంతకుముందు వచ్చిన దరఖాస్తులు ఎన్ని?, లాగిన్స్ ఇచ్చారా?, ప్రణాళిక చేసుకున్న వివరాలపై కలెక్టర్ ఆరా తీశారు. టెలీకాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్‌రావును కలెక్టర్ వల్లూరు క్రాంతి జిల్లా కోర్టులో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

– సంగారెడ్డి, జనవరి 6

లైంగిక బాధితులకు అండగా పోక్సో చట్టం

● ఎస్పీ చెన్నూరి రూపేశ్

సంగారెడ్డి, జనవరి 6: లైంగిక బాధితులకు పోక్సో చట్టం అండగా ఉంటుందని ఎస్పీ రూపేశ్ అన్నారు. శనివారం జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో మెడికల్ అధికారులు, సిబ్బందికి పోక్సో, లైంగికదాడులు కేసులపై సెన్సిటైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా ఎస్పీ మాట్లాడుతూ అత్యాచార, పోక్సో వంటి కేసుల్లో లైంగిక దాడులకు గురైన మహిళలకు భరోసానిస్తూ ధైర్యం కల్పించేందుకు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. బాధిత మహిళలకు అన్ని రకాల సేవలు అందించాలన్నదే ఈ భరోసా కేంద్రాల ముఖ్యఉద్దేశమన్నారు. రాష్ట్రంలో అమలుచేస్తున్న విధానాన్ని పొరుగు రాష్ట్రాలు సైతం అనుకరిస్తున్నాయని ఎస్పీ వెల్లడించారు. డాక్టర్లు, పోలీసులు 24/7 విధుల్లో ఉంటూ బాధిత మహిళలతో మరింత సున్నితంగా వ్యవహరించాలన్నారు. పోక్సో వంటి కేసుల్లో వచ్చిన మైనర్లను స్నేహపూర్వక ఆలోచనతో విచారించాలని, మాటకున్న శక్తి తూటాకు కూడా లేదని ప్రతిఒక్కరితో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని సూచించారు. సమావేశంలో అదనపు ఎస్పీ అశోక్, మెడికల్ సూపరింటెండెంట్ అనిల్, ప్రొఫెసర్ సుధ, డాక్టర్లు జ్యోతి, వీణ, నరేశ్, రాజేశ్, అఖిల, పోలీస్ డాక్టర్ జ్యోతి, ప్రయదర్శిని, మానస, సౌజన్య, శిల్పా, నమ్రతా, వాణీప్రత్యూష, నాగవీణ, రజిని, సందీప్, సంగారెడ్డి డీఎస్పీ రమేశ్‌కుమార్, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ రమేశ్, జిల్లా పోలీసు మహిళా అధికారులు, భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్పీ రూపేశ్

నిర్ణీత గడువులో సీఎంఆర్ ఇవ్వాలి

సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ మాధురి

సంగారెడ్డి కలెక్టరేట్, జనవరి 6: వానకాలం, యాసంగి 2022-23 సీజన్‌కు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) నిర్ణీత గడువులోగా అందించాలని అదనపు కలెక్టర్ మాధురి రైస్ మిల్లర్లను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో సివిల్ సప్లై అధికారులు, డిప్యూటీ తహసీల్దార్లు, రైస్ మిల్లర్లు, ధాన్యం రవాణా కాంట్రాక్టర్లతో గత సీజన్‌కు సంబంధించిన బకాయిలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాధురి మాట్లాడుతూ రైస్‌మిల్లర్లు పెట్టాల్సిన కస్టమ్ మిల్లింగ్ రైస్ దిగుమతిలో ఎఫ్‌సీఐ, సివిల్ సప్లయిస్‌కు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని పేర్కొనారు. వానకాలం 2023-24 ధాన్యం రవాణాకు సంబంధించి రసీదులను త్వరితగతిన సమర్పిస్తే డబ్బులు చెల్లిస్తామని ధాన్యం రవాణా కాంట్రాక్టర్లకు సూచించారు. సమావేశంలో డీఎస్‌వో వనజాత, సివిల్ సప్లయిస్ డీఎం సుగుణబాయ్, రైస్ మిల్లర్లు, రవాణా కాంట్రాక్టర్లు, డిప్యూటీ తహసీల్దార్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మాధురి

జాతర ఏర్పాట్ల పరిశీలన

రామచంద్రాపురం, జనవరి 6: ఆర్సీపురం డివిజన్‌లోని శ్రీనివాస్ నగర్‌కాలనీలో ఉన్న సోమేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం నుంచి మొదలయ్యే జాతరకు సంబంధించిన ఏర్పాట్లపై కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పానగేశ్ సమీక్షించారు. శనివారం జీహెచ్ఎంసీ, పోలీసు అధికారులతో కలిసి ఆమె ఆలయాన్ని సందర్శించారు. స్వామివారి జాతరతోపాటు వారంతపు అంగడి ఉండడంతో ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ ఇబ్బందులు రాకుండా చూడాలని ఆమె పోలీసులకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా జాతరకు జీహెచ్ఎంసీ నుంచి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో జాతరను నిర్వహించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై శశికాంత్‌రెడ్డి, ట్రాఫిక్ ఎస్సై సుభాశ్, ఆలయ అధ్యక్షుడు రాగం రమేశ్‌యాదవ్, రాకేశ్, సతీశ్, నవీన్, కృష్ణ, రాంచందర్, కుమార్, శ్రవణ్ పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్లపై మాట్లాడుతున్న కార్పొరేటర్ పుష్పానగేశ్

మంత్రి దామోదరకు సన్మానం

హత్నూర, జనవరి 6: వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు మండల నాయకులు ఘనస్వాగతం పలికారు. శనివారం నర్సాపూర్ నియోజకవర్గంలో జరిగిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి వెళ్తుండగా దౌల్తాబాద్ తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనను భారీ గజమాలతో సన్మానించారు. అంతకుముందు అంబేద్కర్, తెలంగాణతల్లి విగ్రహాలకు మంత్రి పూలమాల వేశారు. కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, నాయకులు రవీందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కర్రె కృష్ణ, స్థానిక సర్పంచ్ వెంకటేశం, నాయకులు హకీం, రియాజ్, మనిదీప్, సత్యం పాల్గొన్నారు.

దౌల్తాబాద్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ

కలెక్టర్‌ను కలిసిన జడ్పీ చైర్‌పర్సన్

సంగారెడ్డి, జనవరి 6 : కలెక్టర్ వల్లూరు క్రాంతిని శనివారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి దంపతులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. చాంబర్‌లో కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. చిత్రంలో జడ్పీ చైర్‌పర్సన్ కోడలు ద్రితి ఉన్నారు.

రేపు అతిథి అధ్యాపకులకు ఇంటర్వ్యూ

సంగారెడ్డి కలెక్టరేట్, జనవరి 6: స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ, పీజీ అటానమస్ కళాశాలలో బోధించేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు తారా ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్ శనివారం ప్రకటనలో తెలిపారు. డిగ్రీ, పీజీలో బోధించేందుకు ఆంగ్లంలో -2, కంప్యూటర్ సైన్స్ లో-5 పోస్టులు ఖాళీ ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 8న ఉదయం 10గంటలకు జరిగే ఇంటర్వ్యూకు హాజరుకావాలని కోరారు. అభ్యర్థులకు సంబంధిత సబ్జెక్టులో 55శాతం మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉండాలని, నెట్, సెట్, పీహెచ్‌డీ చేసిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 8న ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరుకావాలని ఆయన సూచించారు.

ఆలయంలో చోరీ

అందోల్, జనవరి 6 : మండలపరిధిలోని పురాతన చెన్నకేశవ స్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడి 40 తులాల వెండి, హుండీలో నగదు, ఇతర సామగ్రి ఎత్తుకెళ్లినట్లు డాకూర్ సర్పంచ్ పూజారమేశ్ గౌడ్ తెలిపారు. డాకూర్-జోగిపేట రహదారి పక్కనున్న ఎంతో పురాతనమైన ఆలయంలో నిత్యం ఎంతో మంది భక్తులు పూజలు నిర్వహిస్తుంటారని తెలిపారు. రోజు మాదిరిగానే ఆలయానికి తాళం వేసి పూజారి ఇంటికి వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడ్డారని తెలిపారు. ఈ విషయంపై జోగిపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా సీఐ నాగరాజు, ఎస్సై అరుణ్‌కుమార్ ఆలయం వద్దకు చేరుకుని పరిసరాలను పరిశీలించి వివరాలు సేకరించారు. క్లూస్ టీం సభ్యులు సైతం ఆధారాలు సేకరించారు.

అర్హులందరికీ గ్యారెంటీలు

● ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్‌రెడ్డి

నారాయణఖేడ్, జనవరి 6: పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆరు గ్యారంటీలు అందజేస్తామని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలనలో భాగంగా శనివారం నారాయణఖేడ్ మున్సిపాలిటీలోని 15వ వార్డుతో పాటు మండలంలోని ర్యాకల్‌లో నిర్వహించిన గ్రామసభల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వమే ప్రజల వద్దకు వచ్చి దరఖాస్తులు స్వీకరిస్తుందన్నారు. ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నట్లు చెప్పారు. రానున్నరోజుల్లో మిగతా పథకాలను సైతం అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రుబినాబేగంనజీబ్, బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్‌చౌహాన్, అధికారులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్ మున్సిపాలిటీలోని 15వ వార్డులో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్‌రెడ్డి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయాలి

● పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

బొల్లారం, జనవరి 6: ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందజేయాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో 7, 8 వార్డుల్లో ఏర్పాటు చేసిన వార్డు సభల్లో చైర్‌పర్సన్ రోజాబాల్‌రెడ్డితో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మినీ ఇండియా అయిన బొల్లారం మున్సిపాలిటీలో ఆరు గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారుడి దరఖాస్తులను నిశితంగా పరిశీలించి పథకాలు అందేలా చూడాలన్నారు. అనంతరం ప్రజల అనుమానాలను నివృత్తి చేసేందుకు ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్కును చైర్‌పర్సన్ రోజాబాల్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు.

దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ ప్రారంభం

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ప్రజాపాలన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. ప్రజాపాలనలో మొత్తం 8341దరఖాస్తులు వచ్చాయని కమిషనర్ సంగారెడ్డి తెలిపారు. ఇందు కోసం 18 కంప్యూటర్లు ఉపయోగిస్తున్నట్లు కమిషనర్ వెల్లడించారు.

అర్హులకు గ్యారెంటీ పథకాలు వర్తింపజేయాలి

న్యాల్‌కల్, జనవరి 6: అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వం అందించే ఆరు గ్యారంటీలను వర్తింపజేయాలని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. శనివారం మండలంలోని ఆత్మూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలనలో ఆయన పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలుచేసి ఆదుకోవాలన్నారు.

ప్రజాపాలన దరఖాస్తులు ఆన్‌లైన్ చేయాలి

రాయికోడ్, జనవరి 6: ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సంగారెడ్డి జిల్లా బీసీ కార్పొరేషన్ అధికారి, మండల ప్రత్యేక అధికారి జగదీశ్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించారు. ఇప్పటివరకు 10,500 మంది దరఖాస్తు చేసుకున్నారని, వీటిని 20ఆన్‌లైన్ సెంటర్లలో నమోదు చేస్తున్నామన్నారు.

జంగంపేటలో...

జిన్నారం, జనవరి 6 : మండలంలోని జంగంపేటలో శనివారం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. జడ్పీ వైస్‌చైర్మన్ ప్రభాకర్, సర్పంచ్ వెంకటయ్య, ఎంపీడీవో రాములు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శులు, ఎమ్మార్పీ సిబ్బంది, తహసీల్దార్ కార్యాలయ ఆపరేటర్లు ఆన్‌లైన్ చేస్తున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

సదాశివపేట, జనవరి 6: ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలని డీసీసీ అధ్యక్షురాలు నిర్మలారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని నందికందిలో దరఖాస్తులను స్వీకరించారు.

బొల్లారం : ప్రజాపాలన హెల్ప్‌డెస్కును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

న్యాల్‌కల్ : ఆత్మూర్‌లో ఏర్పాటు చేసిన ప్రజాపాలనలో మాట్లాడుతున్న జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

వట్‌పల్లి : ఉసిరికపల్లిలో ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు, నాయకులు

NOTICE

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT:ZAHEERABAD

O.S. No. 352 OF 2021

Between:
Smt. V.Radha ...Plaintiff
AND
Smt.Patlolla Bharathi & Others ...Defendants
To,
D-6. Harish Shankar Rao Sindol
S/o. Shanker Rao, Aged 54 Years, Occ: Business, H.No.7-2-131, Chittekhana, Opp. Govt. High School, Bidar, Karnataka.
D-8. Mohd. Fasiduddin S/o. Zaheeruddin Aged 35 Years, Occ: Business, R/o.H.No.3-1-93, Gadi Street, Zaheerabad
D-9. Hasnabad Raj Kumar S/o. Hasnabad Anjappa, Aged 45 Years,Occ: Business, R/o. H.No. 1-5-25, Gaddam Galli, Zaheerabad.
D-10. Syed Munsif, S/o Syed Yousuf, Aged 30 Years, Occ: Business, R/o H.No. 12-35, Gandhi Nagar, Chinna Hyderabad, Zaheerabad Mandal, Sangareddy District.

Please take notice that my client Smt. V. Radha filed the above Suit against you and other defendants for Partition and Separate Possession of all that land admeasuring Ac. 2-31 Gts in Sy.No.1/AA situated at Zaheerabad village and Mandal, Sangareddy district, Telangana.
You are hereby ordered to appear in the above-named court in person or through Advocate on 25-01-2024 at 10:30 A.M. failing which the matter will be decided on merits.
// By order of the court//
Sd/- T. Sridhar Reddy, Jagadish, Advocates
Plot No.193, LIG, Beside Lakshmi Vihar, Phase-I, Nallagandla, Serilingampally. PIN-500019.
Place: Zaheerabad,
Date: 06-01-2024.

PUBLIC CAUTION NOTICE

The General Public is Hereby Cautioned That My Clients Mr. Mandava Sarath Babu S/o Late Sri. Harinath Babu, Mrs. Nandipati Meenakshi W/o Mr. N. Hema Rao, Balaji Nagar Plot Owners Welfare Association And Its Members, Are The Absolute Owners And Possessors Of The Plots In The Layout Of Lands In Survey Nos. 627 To 638 Including Survey Nos. 621 To 626. 639 To 657, 666 Of Patancheru, Sangareddy- District Exclusively Purchased From The Industrial Employees Co-operative Housing Society, Bandalguda, Patancheru, Sangareddy District. No Person/s Shall Have Any Rights To Entertain / Involve Into Any Such Kind Of Sale Or Its Allied Transactions In Respect Of The Aforementioned Lands.And Further One Jaanvika Infra & Developers Pvt Ltd, Flat No- 102, Dwelling Apartments, Near Blue Dart Courier, Jaihind Road, Madhapur, Hyderabad 500081, Ph No- 9059579029, 9533284848, 9154355563, 9980677186, is Trying Enter Into Spurious Transactions With Some Fictitious Persons Claiming As Pattadars Is Totally A Sham Transaction.An Objection To The Said Notice Dt. 06.01.2024 Caused In Eenadu Daily In Hyderabad Division Is Suitably Replied And Protested And In Spite Of This Caution Notice If Any Person/s Or Anybody Proceeds In Respect Of The Plots Of Land In The Layout In Survey Nos. 627 To 638 Including Survey Nos. 621 To 626, 639 To 657, 666 Of Patancheru, Sangareddy-District, They Shall Be Doing So At Their Own Costs And Consequences. Therefore The General Public Is Cautioned Not Enter Into Any Sort Of Sale Transactions.

K.S.L.SHIVA PRASAD,
Advocate
Off: H.no.3-09-008 (2-30-36), Plot No 24, Wahab Nagar, Secunderabad-500009,
Cell: 9866388895, 7337488895
Email: kslsp2430@gmail.com